
# గురువును గుర్తించడం ఎలా?

తటవర్తి వీరరాఘవరావు



బ్రహ్మర్షి పత్రీజీ ఆశీస్సులతో....

# గురువును గుర్తించడం ఎలా?



రచన & ప్రచురణ : తటవర్తి వీరరాఘవరావు

ప్రథమ ముద్రణ : ఏప్రిల్, 2024
కాపీలు : 1,000

వెల : రూ. 40/-

పుస్తకముల కొరకు

**తటవర్తి వీర రాఘవరావు**

తటవర్తివారి వీధి, భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర.
సెల్ : 9440309812
email : balajipyramid.bvrm@gmail.com


## విషయ సూచిక


1) గురువును గుర్తించడం ఎలా? .................................. 3
2) గురువంటే? ..................................................... 4
3) గురువులలో రకాలు ............................................ 7
4) గురుకృప ఉంటే? ................................................ 9
5) గురువు గురించి ............................................. 11
6) ఆశ్రమాలు ..................................................... 13
7) గురువులలో రకాలు! ........................................... 14
8) శిష్యుడంటే? ................................................... 20
9) గురువుల కోపం!................................................ 23

**అనుబంధం - పత్రీజీ సందేశాలు**

1) "గురువు లెప్పుడూ వున్నారు!" ................................ 26
2) "గురువు - లఘువు"............................................ 27
3) "మూఢభక్తుడు - శిష్యుడు"...................................... 28
4) "గురువు - పరమగురువు" ...................................... 29





బ్రహ్మర్షి పత్రీజీ ఆశీస్సులతో...
తటవర్తి వీరరాఘవరావు, శ్రీమతి రాజ్యలక్ష్మి దంపతులచే

**ఆత్మజ్ఞాన శిక్షణా శిబిరం**

*భీమవరంలో ప్రతీ నెలా 1, 2, 3 తేదీలలో పూర్తి రెసిడెన్షియల్ పద్ధతిన ఆత్మజ్ఞాన శిక్షణా శిబిరం నిర్వహించబడుతుంది. ఎన్ని రోజులు ధ్యానం చేసినా ధ్యానంలో పురోగతి సాధించలేనివారు, ఆలోచనలతో ఇబ్బంది పడేవారు ఈ శిబిరంలో పాల్గొంటే ఒకే సిట్టింగులో మూడు లేక నాలుగు గంటలు ధ్యానం చేయగల స్థితికి చేరుకుంటారు. పరిమిత సభ్యులకు మాత్రమే అవకాశం ఉన్నందున ముందుగా మీ పేర్లు నమోదు చేసుకోండి.*

*నిర్వహించు ప్రదేశం: శ్రీ వెంకటేశ్వరస్వామి వారి మందిరం, నరసింహపురం, ఉండి రోడ్, భీమవరం.*

*ప్రవేశం : మూడు రోజులకు భోజనం, వసతి ఉచితం*

వివరాలకు : ***తటవర్తి వీరరాఘవరావు,***
*తటవర్తి వారి వీధి, భీమవరం - **534 201.***
*సెల్ : 94403 09812, 94901 71853*

# గురువును గుర్తించడం ఎలా?

దక్షిణామూర్తి సనకస నందనాదులకు మౌనంతోనే జ్ఞానోదయ మయ్యేటట్లు చేసి ఆత్మానందం కలిగించి నట్లుగా... గురువు ఆత్మ జ్ఞానంతో శుద్ధచైతన్యమైన పరబ్రహ్మ సాధకుడుగా నిలిచేటట్లు చేయగలుగుతాడు.

"ముముక్షువులు సాగరంలోని ముత్యపు చిప్పలాంటి వాళ్ళు, గురువు అందులో వర్షించే స్వాతి చినుకు వంటివారు.

వర్షపు నీటిలోని ఒక్క చినుకుతో దాహం తీరుతుంది. కానీ ఉప్పు నీరు సముద్రమంతా ఉండి మాత్రం ఏం ప్రయోజనం?" అందుచేత వర్షపు నీరంతటి గొప్ప వాడు గురువు.

# గురువంటే?

మొదట గురువు అనే పదానికి అర్థం తెలుసుకుందాం.

1. 'గు' అంటే అంధకారం 'రు' అంటే జ్యోతి స్వరూపం. అంధకారాన్ని అంటే అజ్ఞానాన్ని రూపుమాపే జ్యోతి స్వరూపమే గురువు అని అర్థం. దీనికి ఇంకొక అర్థం కూడా ఉంది.

2. 'గు' అంటే గుణాతీతం 'రు' అంటే రూప వర్జితం. గుణ, రూప రహితమైన పరబ్రహ్మ స్వరూపం గురువు అని కూడా చెపుతారు. ఇంకొక అర్థం కూడా చెప్పుకోవచ్చు.

3. 'గు' అంటే అజ్ఞానం. 'రు' అంటే జ్ఞానం. అజ్ఞానాంధకారం పోగొట్టి జ్ఞానాన్ని ప్రసాదించేవాడు గురువు అని కూడా చెపుతారు.

**ఉత్తమ గురువు అర్హతలు**

1.గురువు జ్ఞాని అయి ఉండాలి. జ్ఞానం అంటే విషయ పరిజ్ఞానం, పాండిత్యం కాదు స్వయం ప్రతిభ, ప్రజ్ఞ కలవాడై ఉండాలి.

2.గురువు కర్మిష్టుడై ఉండాలి, అంటే కర్మలు ఆచరిస్తూ ఉండాలి తప్ప, సన్యాసి, విరాగి కాకూడదు.

3.గురువు ధ్యాన తత్పరుడైన యోగి కావాలి. అంటే ఫలితాలను ఆశించకుండా కర్మలు ఆచరించాలి. అంటే నిజమైన కర్మయోగి అయిఉండాలి.

ఈ మూడు గుణాలు లేనివాడు గురు పదవికి అర్హుడు కాలేడు.. డాంబికాలు పలుకుతూ, ఆడంబరంగా జీవించేవారు, అవతార పురుషుల మని విర్రవీగేవారు సద్గురువులు కాలేరు.

అందుచేత గురువైన వాడు స్వయం సాధకుడై ఉండాలి. సాధనలో వుండే కష్ట, సుఖాలు అనుభవించిన వాడై ఉండాలి. బ్రహ్మానుభూతిని రుచి చూసి ఉండాలి. ప్రజ్ఞ శాలియై ఉండాలి. అలాంటి గురువు మాత్రమే ఇతరులకు మార్గదర్శి కాగలడు, ఇతరులకు మంచి మార్గాన్ని చూపగలడు.

అలాంటి గురువు మహాత్ముడై ఉండాలి, కరుణా హృదయుడై వుండాలి. ఆయన అంతరంగం కరుణారసప్లావితం అయి ఉండాలి. తన శక్తితో శిష్యుల భవబంధాలు త్రెంచ గలవాడై ఉండాలి.

అలాంటి గురువే జ్ఞాన నిధి, తత్వనిధి. ఎందుచేతనంటే జ్ఞానం, ఆత్మ జ్ఞానం ఎందరికి పంచిపెట్టినా తరగదు. అలా సత్యాన్ని తెలుసుకోగలిగిన వాడే గురువు.

ఏ తాత్విక విషయాన్నైనా తడుముకోకుండా, ఆలోచించకుండా వివరించి చెప్పగలగాలి. ఆయనకు ఆ విషయాలు అంతకుముందు తెలిసి వుండకపోవచ్చు, సందర్భానుసారంగా ఆయనకు స్ఫురిస్తాయి. అదే ప్రజ్ఞ విశేషం.

గురువుది అనుభవ జ్ఞానం, ప్రత్యక్ష జ్ఞానం. దానిని మించిన జ్ఞానం ఇహలోకంలో శాస్త్ర పఠనం వల్ల కానీ, పాండిత్యం వల్ల కానీ లభించదు. అందుకే అనుభవాన్ని మించిన ప్రమాణం లేదు అంటారు. గురువు అనుభవంతో చెప్తాడు. శాస్త్రం ఎల్లప్పుడూ ప్రమాణం కాదు. శాస్త్ర ప్రమాణం శిష్యునికి అనుభవంలోకి రానప్పుడు దానిని వదిలి వేయవలసిందే. అప్పుడు గురువు అనుభవమే ప్రమాణం. అనుభవ జ్ఞానంతో గురువు బోధించిన విషయాలు గ్రహించి, ఉపదేశించిన మార్గంలో నడవాలి. అలా గురువు చూపించిన సాధన వల్ల జన్మ పరంపర నుండి విముక్తి పొందడం సాధ్యం అవుతుంది.

మనం పుణ్యం కోసం, పురుషార్థం కోసం సముద్ర స్నానాలు, నదీస్నానాలు చేస్తూ ఉంటాం. గుళ్లు గోపురాలు దర్శించి, పుష్కరిణి స్నానాలు చేసి, విగ్రహ దర్శనం చేసుకుంటాం. సప్త సాగర పర్యంతం వ్యాపించి ఉన్న భూభాగంలో, అన్ని నదులలోను స్నానం చేయడం వల్ల కలిగే పుణ్యం కన్నా, ఆత్మ అభివృద్ధే మిన్న అని తెలుసుకోవాలి. అది సద్గురు వల్లే సాధ్యం.

వేదాలు అటునుండి ఇటు, ఇటు నుండి అటు పఠించే ఘనాపాటీలకు కానీ, ఉపనిషత్తులు కంఠతా పట్టి ఉపన్యాసాలు చెప్పినా కానీ, జ్ఞానం అబ్బదు. అంతేకాకుండా కాషాయం ధరించి శిరోముండనం చేయించుకుని మఠాలలో

ఉన్నా సరిపోదు.

ఈ విషయమే శంకరాచార్యుల వారు ఏమన్నారంటే?

**జటిలోముండీలుంచితకేశః**

**కాషాయాంబర బహుకృతవేషః**

**పశ్యన్నపి చన పశ్యతిమాఢో**

**ఉదరనిమిత్తం బహుకృతవేషః**

తా:- జుట్టును జడలుగా కట్టుకోవడం, తలను నున్నగా గొరిగించుకోవడం, కాషాయ వస్త్రాలు ధరించడం లాంటివన్నీ పొట్టకూటి కోసం ఇలా వేషాలు వేస్తున్నారే కానీ, జ్ఞానోదయానికి ఎంతమాత్రం ప్రయత్నించరు.

సత్యమైన బ్రహ్మం మనసు దాటిన తరువాత మాత్రమే ద్యోతకమవుతుంది. మనసుతో దానిని తెలుసుకోలేం. బ్రహ్మం అంటే భగవంతుడు. ఆయన నిర్గుణం, నిరామయం, నిరంజనం కనుక దానిని తెలుసుకోవడానికి జ్ఞానం చాలదు, ప్రజ్ఞ కావాలి. అది సద్గురు వల్లే సాధ్యం. ఆయన అందించిన సాధన వల్లనే సాధ్యం.

అంధుడు సూర్యోదయాన్ని చూడనట్లు, మూఢుడు గురువు రూపాన్ని, గురు తత్వాన్ని అర్థం చేసుకోలేడు. చాలా మంది అజ్ఞానం వల్లనే కాదు, అహంభావం వల్ల కూడా గురువుకు దూరం అవుతారు.

సాధకుడు రూప ధ్యానం వదిలి, అరూప స్థితికి చేరి, నిర్గుణోపాసన చేసి రూపాతీతమైన పరబ్రహ్మ తత్వం గ్రహించాలంటే గురువు ఎంతగానో సహకరిస్తాడు. అందుకే సద్గురువును ఆశ్రయించాలి అన్నారు.

నిజానికి గురువు  మనకు ఉపదేశించడు, మనం ఏమిటో మనకు గుర్తు చేస్తాడు, కళ్ళు తెరిపిస్తాడు, అంతకన్నా  మరేమీ  చేయడు.

# గురువులలో రకాలు

బోధించే వారంతా గురువులే, కానీ వారంతా ఒకే స్థాయిలో ఉండరు. శాస్త్రాలలో గురువులను ఏడు రకాలుగా విభజించారు.

1. సూచక గురువు:- లౌకికమైన ప్రాపంచిక విద్యలను నేర్పే గురువు సూచక గురువు అంటారు.

2. వాచక గురువు:- వర్ణాశ్రమ విషయాలకు సంబంధించిన విద్యను, ధర్మా ధర్మముల విద్యను బోధించే గురువు వాచక గురువు అంటారు.

3. కులగురువు:- పంచాక్షరి మొదలైన మంత్రాలను ఉపదేశించే గురువును కులగురువు అంటారు. వీరు మత సాంప్రదాయాలు కూడా బోధిస్తారు కాబట్టి కులగురువు అంటారు.

4 నిషిద్ధ గురువు:- చేతబడులు, భూత ప్రేత, పిశాచాలు మొదలైన మంత్రాలు ఉపదేశించే గురువును నిషిద్ధ గురువు అంటారు.

5. విహిత గురువు :- సంసారం అనిత్యమని చెప్పి, దానికి వైరాగ్య మార్గాన్ని బోధించే వారిని విహిత గురువు అంటారు.

6. కారణ గురువు:- అహం బ్రహ్మోస్మి, తత్వమసి లాంటి మహా వాక్యాలు బోధించి, దుఃఖ నివారణ మార్గం బోధించే వారిని కారణ గురువు అంటారు.

7. పరమ గురువు:- సమస్త సంశయాలు సమూలంగా నిర్మూలించి, మరణ భయం పోగొట్టి సంసారబంధం నుండి బయటపడే మోక్ష మార్గాన్ని చూపించే వారిని పరమ గురువు అంటారు.

ఈ పరమ గురువులు ఆధ్యాత్మిక శిఖరాలు చేరుకున్నవారు. వీరు ఎంతటి మహా జ్ఞానులైనా, ఎంతటి మహాయోగు లైనా, లోకంలో అతి సామాన్యంగా జీవిస్తుంటారు. తమ ఔన్నత్యాన్ని బయటపడనీయరు. బొత్తిగా ప్రచారం కోరరు. ఎంతసేపూ లోకకళ్యాణం కోసం పాటుపడుతూ ఉంటారు. అనేక జన్మలలో చేసిన పుణ్యం వల్ల పరమ గురువు లభిస్తాడు. అటువంటి

పరమ గురువును పొందిన వారు, మరల సంసారబంధం లో పడరు. అందుచేత పరమ గురువును పొందటానికి ప్రయత్నించాలి.

గురువులంతా సర్వజ్ఞులు కారు. బ్రహ్మానుభూతులు కారు. వారిలో జ్ఞానం లేని వారు కూడా ఉంటారు. అబద్ధాలు చెప్పేవారు ఉంటారు. అన్నీ తమకు తెలిసినట్లు నటిస్తూ ఉంటారు. తమని తాము పొగుడుకుంటూ వుంటారు. కారణజన్ములని చెప్పుకుంటారు. వారు ఇతరులకు నేర్పేది ఏమీ వుండదు. అలాంటి గురువుల వల్ల ప్రయోజనం ఉండదు.

నదిని దాటడానికి శిలను ఆశ్రయిస్తామా? లేదు శిలను ఆధారం చేసుకుని నదిని దాటలేము. అలాగే అనుభవం లేని గురువుని నమ్మి ప్రయోజనం లేదు. తాను తరించని వాడు, ఇతరులకు తరించే మార్గం ఎలా బోధించగలడు? అందుచేత అయోగ్యులు, అహంభావి అయిన గురువుల్ని వదిలిపెట్టడం మంచిది. వేషాలు వేసి, కాషాయాలు ధరించి, తాము పరిశుద్ధులైనట్లు నటిస్తారు. అలాంటి వారిని ఆడంబర గురువులు అంటారు. అలాంటి వారి శిష్యరికం ప్రమాదకరం.

తమకు సాష్టాంగ నమస్కారం చేయకపోతే ఆగ్రహించే గురువులు కూడా ఉంటారు. వారిది మేకపోతు గాంభీర్యం. అలాంటి వారి వల్ల శిష్యులకు ఆధ్యాత్మిక అభివృద్ధి కలగకపోగా, కష్ట నష్టాలు ఎదుర్కొంటారు. అందుచేత గురువును ఎన్నిక చేసుకునే ముందే శిష్యుడు జాగ్రత్తపడాలి. నీవు నాకు శిష్యుడు కమ్మని ఉత్తమ గురువు అర్థించడు, సాధకుడే గురువును ఎన్నుకోవాలి.

సద్గురువు ఉపనిషత్తులలోని జ్ఞానం తెలియచేస్తాడు. ధ్యాన సాధన ద్వారా జ్ఞానం అనుభవంలోకి వచ్చేటట్లు చేస్తాడు.

# గురుకృప ఉంటే?

సద్గురువు శిష్యుని స్వీకరించిన తర్వాత శిష్యుని జ్ఞాన వంతుని చేయటానికి, అనేక రకాలుగా ప్రయత్నిస్తాడు. అలాగే శిష్యుని తనంత వానిగా చెయ్యటానికి ప్రయత్నిస్తాడు. ఆ రకంగా చేయటానికి నాలుగు రకాల దీక్షల ద్వారా ప్రయత్నిస్తాడు.

అవి 1) దృక్ దీక్ష, 2) స్పర్శ దీక్ష 3)వాక్ దీక్ష 4)మనో దీక్ష.

**1. దృక్ దీక్ష :-** దీనినే మీన న్యాయం అంటారు చేప గ్రుడ్లను పెట్టి వెనుకకు తిరిగి వాటిని తీక్షణంగా చూస్తుంది తల్లి దృష్టి శోక గానే గ్రుడ్లు పిల్లలుగా మారుతాయి.

అలాగే సద్గురు దేవుని కరుణామృత వీక్షణములు, అంటే చూపులు ప్రసరించడం వల్ల, శిష్యుడు జ్ఞాన పరిపుష్టి పొందుతాడు. అప్పటి నుంచి అజ్ఞాన జీవితం వీడి, జ్ఞాన జీవియై ఆత్మను దర్శిస్తాడు.

**2. స్పర్శ దీక్ష:-** దీనినే విహంగ న్యాయం అంటారు. పక్షి గ్రుడ్లను పెట్టి, పొదిగి తన రెక్కల స్పర్శచేత గ్రుడ్లను పిల్లలుగా చేయగలుగుతుంది.

అలాగే సద్గురువు తన దివ్య వరదాభయ హస్తంతో స్పర్శ ద్వారా శిష్యునికి ఆత్మజ్ఞానాన్ని అందిస్తారు.

**3. వాక్ దీక్ష:-** దీనినే భ్రమర కీటక న్యాయమని అంటారు. భ్రమరం ఒక కీటకాన్ని తెచ్చి గూటిలో పెట్టి, ద్వారం దగ్గర శబ్దం చేస్తుంది. దాన్ని చూస్తూ కీటకం భ్రమరం గా మారిపోతుంది, మకరందం స్వీకరిస్తుంది.

అలాగే సద్గురువు తన మృదు మధురమైన వాక్కులతో బోధచేస్తూ శిష్యుని తనవలె తయారు చేస్తాడు.

**4. మనో దీక్ష :-** దీనినే తాబేటి తలపు అంటారు. తాబేలు ఒక చోట గుడ్లు పెట్టి ఆహారానికి వెళ్తుంది. మేఘాలు ఉరుముల శబ్దం వినగానే

తాబేలు ఫలానా చోట నేను గ్రుడ్లు పెట్టాను, ఈ ఉరుము శబ్దానికి ఆ గుడ్లు పిల్లలు కావాలని సంకల్పిస్తుంది. ఆ సంకల్పబలంతో ఆ గుడ్లు పిల్లలుగా తయారవుతాయి.

అలాగే శిష్యుడు ఎక్కడ ఉన్నా, గురువు చెప్పిన విద్యను శ్రద్ధగా ఆచరిస్తూ ఉంటాడు. చాలా దీక్షగా ఆచరిస్తూ ఉంటాడు. అతడు పరబ్రహ్మ జ్ఞానం పొందటానికి అర్హుడు అవుతాడు. అలాంటి శిష్యుడు త్వరగా పరమార్థాన్ని పొందగలడు అని గురువు సంకల్పిస్తాడు. ఆ దివ్య సంకల్పబలంతో శిష్యుడు అభివృద్ధి పొంది పరమార్థం పొందుతాడు.

సూర్య కిరణాలు సోకగానే పద్మాలు వికసించినట్లు గురుదేవుని కరుణ సోకగానే వేద వేదాలు, ఉపనిషత్ జ్ఞాన విషయాలు, సుధలు, శిష్యునికి అందుతాయి.

అందుచేత శిష్యుడు సద్గురువును ఆశ్రయించి, ఆయన కృప పొందటానికి ప్రయత్నించాలి. జీవితాన్ని ధన్యం చేసుకోవాలి.

# గురువు గురించి

జ్ఞానం అంటే లేని వస్తువును తెలుసుకోవడం కాదు, ఉన్నదానిని తెలుసుకోవడం.

ఉన్నదానిని ఎందుకు తెలుసుకోవాలి? ఉన్నట్లు తెలియదు కనుక, ఉన్నదానిని మరిచావు కనుక. మరిచిన విషయము అరచినా అందదు, తరచినా దొరకదు. మరి ఎలా తెలుస్తుంది? ఇతరులు గుర్తు చేయాలి. ఎవరు గుర్తు చేస్తారు? గుర్తు చేసేవాడే గురుదేవుడు.

ఆ గురుదేవుడు ఎలాంటివాడై ఉండాలి? అతడు ముందుగా శాస్త్రాన్ని తెలుసుకొని ఉండాలి. అంటే శోత్రియుడై ఉండాలి, అంటే శ్రుతుల జ్ఞానాన్ని తెలిసి, తెలిసిన జ్ఞానం జీర్ణమై ఉండాలి. అనుభవం వుండాలి. పొందిన జ్ఞానాన్ని, అనుభవాన్ని శిష్యుల స్థాయిలోకి దిగివచ్చి వారికి అర్థమయ్యేటట్లు చెప్పగలగాలి. కనుక అతడు కరుణా సముద్రుడై ఉండాలి.

శిష్యులు అట్టి శోత్రియ బ్రహ్మనిష్టులైన గురువులను ఆశ్రయించాలి, వారిని సేవించాలి, జ్ఞానాన్ని పొంది తరించాలి.

గురువు యొక్క బోధతో, తాను అన్వేషించే సత్య వస్తువు తనకన్నా వేరుగా లేదని, తానే ఆ సత్యవస్తువైన 'ఆత్మ' అని తెలుసుకుంటాడు. ఆ ఆత్మానుభూతిలో శిష్యుని నిలిపే గురువు సాక్షాత్తు భగవానుడే అవుతాడు. అట్టి గురువు యొక్క రుణం తీరేది కాదు, తీర్చేది కాదు.

శిష్యుడు తనలోని అజ్ఞానము గురుదేవుడు ప్రసాదించే జ్ఞానాగ్నిలో సమిధలులా దగ్ధం కావాలనేది శిష్యుని భావన. ఈనాడు గురు శిష్య సాంప్రదాయం మరుగున పడిపోయింది. ఈనాటి శిష్యులు సమిధలు అంటే వైరాగ్యానికి బదులు చాడీలు చేతబట్టుకొని వస్తున్నారు. గురుదేవునిలో జ్ఞానాగ్ని దర్శించడం ఎలా ఉన్నా ఆయనలో శోకాగ్ని నింపుతున్నారు,

గురువు ఎలా ఉండాలో శాసిస్తున్నారు, వచ్చిన విషయాన్ని మరచి పనికిరాని విషయాల గురించి చర్చించుకొంటున్నారు.

గురువును సమీపించే శిష్యుడు వైరాగ్యాన్ని, గురుభక్తిని వెంట బెట్టుకొని రావాలి. గురు వచనంలో పూర్ణ విశ్వాసం ఉండాలి, ఆలకించిన దానిని ఆచరించాలి, ఆత్మతో అనుసంధానం కావాలి.

అలా తనను సమీపించిన శిష్యునికి గురువు ఏమి బోధిస్తారో అన్నది తెలియాలంటే? గురుమహరాజ్ గారు బోధించింది తెలుసుకుందాం.

నేను ప్రసాదించే ఆత్మజ్ఞానం స్వీకరించండి, జ్ఞానం మీద నమ్మకం, విశ్వాసం ఉంచి, ప్రతినిత్యం ఒక గంట సాధన చేస్తూ మీ జీవితాన్ని కొనసాగిస్తుంటే, మీరు మలభాండంగా భావిస్తున్న శరీరాన్ని పవిత్ర దేవాలయంగా చేస్తుంది అని అంటారు.

జిజ్ఞాసువులు ఉన్నదాన్ని నిందించుకొంటూ బాధపడటం కాదు. ఏమి చేయాలంటే? ప్రతి దినం ఒక్కొక్క లోపాన్ని సాధనలో తొలగించు కోవటానికి, మనస్సుకు బోధించుకొంటూ ఉండాలి. అంతేకాదు వాసనా క్షయానికి అనుకూలంగా జీవిస్తూ ముందుకు నడవాలి అన్నారు.

శరీరం ఉండగానే, ఉన్న కాలాన్ని సద్వినియోగం చేసుకొని జీవించిననాడు, మానవులు వ్యక్తులుగా గాక సర్వశక్తి సంపన్నులుగా మారతారు.

ఆత్మారాధనలో ఆత్మశక్తిగా మారితే వ్యక్తిగా ఉన్నా అనంతశక్తిగా మారతారు.

తనపై తాను ఆధారపడి ఉన్నదాన్నే ఆత్మ అంటారు. తన ప్రకాశాన్ని ప్రకాశింపచేయటానికి ఇంకొక ప్రకాశం అక్కరలేనిదే ఆత్మ.

ఆ ఆత్మే వస్తుప్రపంచాన్ని తెలుసుకోవటానికి జ్ఞానశక్తిని ఇస్తుంది.

అది ఎల్లవేళల మానవునిలో ప్రాప్తమై ఉంది. ఆ ప్రాప్తమై ఉన్నదాన్ని తెలుసుకోవటానికి బదులు మానవుడు దేహమనే.. సంసారంలో చుట్టూ ఉన్న వస్తువులన్నిటిని మనస్సులోపల ముద్రల రూపంతో ఏర్పాటు చేసుకొని, అంధకారాన్ని తయారు చేసుకొంటున్నాడు.

మానవుడు ఆ సమూహాలన్నిటినీ తొలగించుకొంటూ వెళ్ళాలి. శరీరం కూడా ఒక వస్తువే. మానవుడు వాటన్నిటిని గురుతంత్రం ద్వారా ఒక్కొక్కటి తొలగించుకొంటూ శుద్ధచైతన్య స్థితికి చేరవలసి వస్తుంది అని గురుమహారాజ్ గారు బోధించడం జరిగింది.

# ఆశ్రమాలు

ప్రపంచంలోని మానవులు రకరకాల జీవన విధానాన్ని అనుసరిస్తూ వుంటారు, ఎంచుకుంటారు కూడా. వాటినే ఆశ్రమాలు అంటారు. పూర్వపు పెద్దలు వాటిని 4 రకాలుగా విభజించారు.

**1. బ్రహ్మచర్య ఆశ్రమం:**

వేదాధ్యయనానికి స్వీకరించిన ఆశ్రమం బ్రహ్మచర్య ఆశ్రమం.

**2. గృహస్థాశ్రమం:**

పదిమందికి పంచి తాను అనుభవించే ఆశ్రమమే గృహస్థ ఆశ్రమం.

**3. వానప్రస్థ ఆశ్రమం:**

గృహస్థ ఆశ్రమంలో విసుగుచెంది స్వీకరించే ఆశ్రమమే వానప్రస్థ ఆశ్రమం.

**4. సన్యాసాశ్రమం:**

వైరాగ్యంతో స్వీకరించే ఆశ్రమమే సన్యాస ఆశ్రమం.

# గురువులలో రకాలు!

ప్రపంచం నుంచి తయారైన మనసు ప్రపంచం లోనివే కోరుతుంది, భగవంతుని గురించి తెలుసుకోవాలనే ప్రయత్నం చేయదు. భగవంతుని కూడా ప్రపంచంలోని వాటి గురించే ఆరాధిస్తుంది.

కానీ మనసు ప్రభావం తగ్గే కొద్దీ, ప్రపంచం కంటే భగవంతుని గురించి, భగవంతుని సృష్టిలోని లోకాల గురించి తెలుసుకోవాలనే తపన పెరుగుతూ ఉంటుంది. అది బాగా ధ్యానం చేసిన వారికి గాని, గత జన్మలో ఈ స్థాయికి ఎదిగిన వారికి మాత్రమే ఆ ఆసక్తి ఉంటుంది.

గమనిస్తే ప్రతిఒక్కరు గురువును ఆశ్రయిస్తారు. కాని ఎవరికి నచ్చిన గురువును వారు ఆశ్రయిస్తూ ఉంటారు. కారణం వారు ఏ స్థితిలో ఉంటే అలాంటి గురువే వారికి నచ్చుతారు.

లోకంలో వుండటానికి చాలామంది గురువులు, చాలా రకాల గురువులు ఉంటారు. కాని ఈ గురువులను మనం రెండు రకాలుగా విభజించవచ్చు. వీరినే ప్రాపంచిక గురువులు, ఆధ్యాత్మిక గురువులు అని అనవచ్చు.

ప్రాపంచిక గురువులు ప్రాపంచికమైన విషయాలు, ప్రాపంచికమైన లాభాలు గురించి బోధిస్తారు. ఆధ్యాత్మిక గురువులు ఆధ్యాత్మిక విషయాలు, ఆధ్యాత్మిక లాభాలు బోధిస్తారు.

కానీ ప్రాపంచిక లాభాలు తాత్కాలికం, కనపడేవి. కాని ఆధ్యాత్మిక లాభాలు శాశ్వతం, కనపడనివి. కనపడే ప్రపంచాన్ని ఇహము అంటారు, కనపడని లోకాలను పరము అంటారు.

మొదటి రకం గురువులు మానవుల యొక్క కోరికలు నెరవేరడం కోసం, దైవాన్ని ఆశ్రయించమని చెబుతూ ఉంటారు. దైవం యొక్క గొప్పతనాన్ని అనేక రకాలుగా వర్ణిస్తూ ఉంటారు.

కానీ రెండో రకం గురువులు దైవం ఎవరో తెలియచేసి ఆ దైవాన్ని

ధ్యానం ద్వారా ఆశ్రయించ మని చెబుతారు. శాశ్వత ముక్తిని పొందమని చెబుతారు.

గమనిస్తే అలా లోకంలో రెండు రకాల గురువులు మనకు కనిపిస్తారు. అలాగే రెండు రకాల బోధలు కూడా మనకు కనిపిస్తాయి. కాని ఇది లోక సహజం. ఎన్ని యుగాలు మారినా ఈ రెండు రకాల వారు ఉంటూనే వుంటారు.

అందుచేత మనం ఏస్థాయిలో ఉన్నామో తెలుసుకోవాలంటే? ఈ రెండు రకాల బోధలలో, మనకు ఏది నచ్చుతుంది? ఏది అర్థం అవుతుంది? దేని మీద మనకు ఆసక్తి కలుగుతుంది? ఎవరి బోధలు మనల్ని ప్రభావితం చేస్తున్నాయి? అన్న దానిమీద ఆధారపడి ఉంటుంది. అందుచేత వీరి గురించి మరింత వివరంగా మరిన్ని విషయాలు తెలుసుకుందాం.

1. మొదటి రకం గురువులు భుక్తి కోసం చూసే అంటే కోరికలు తీర్చుకోవడం కోసం అంటే భోగించాలని చూసేవారికి బోధించే గురువులు.

రెండోరకం గురువులు ముక్తి కోసం అంటే దుఃఖం లోంచి బయటపడాలని అంటే యోగాన్ని అనుసరించాలని చూసేవారికి బోధించే గురువులు.

2. అలాగే మొదటిరకం గురువులు కోరికలు తీరే మార్గాలు బోధిస్తారు.

కానీ రెండవరకం గురువులు దుఃఖం తొలగించుకునే మార్గం బోధిస్తారు.

3.మొదటి రకం గురువులు బోధించే భక్తి భుక్తికోసం అన్నట్టుగా వుంటుంది. అంటే ధన సంపాదన, సంపదలు, భోగభాగ్యాలు లాంటి వాటి కోసం ఆరాధించమంటారు.

కానీ రెండో రకం గురువులు బోధించే భక్తి, ముక్తి కోసం అన్నట్టుగా ఉంటుంది. అంటే దుఃఖం నుంచి, సమస్యల నుంచి, కష్టాల నుంచి బయట పడటం కోసం చెబుతారు, దాని కోసం ధ్యానం చేయమంటారు.

4. మొదటిరకం గురువులు దైవాన్ని కోరికలు కోరుకోమని బోధిస్తారు.

కానీ రెండవ రకం గురువులు దేవుని చేరుకోమని బోధిస్తారు. అంటే పూర్ణాత్మను చేరుకోవాలని బోధిస్తారు, అదే నీ లక్ష్యం అంటారు, అప్పుడే దుఃఖం నుండి శాశ్వతంగా బయట పడతావు అని చెప్తారు.

5. మొదటి రకం గురువులు దైవం యొక్క మహత్యాలు, గొప్పలు, గొప్ప కార్యాలు బోధిస్తూ, వారిని కోరుకోమంటారు.

కానీ రెండో రకం గురువులు ఆ దేవుని గురించి, ఆ దేవుని యొక్క బోధల గురించి, వాటి సారాంశం బోధిస్తూ, వాటిని ఆచరించమంటారు

6. దేవుడు ఉద్ధరిస్తాడు, పాపాలు క్షమిస్తాడు అని మొదటిరకం గురువులు భోధిస్తారు.

కానీ రెండోరకం గురువులు దేవుడు ఉద్ధరించడు, పాపాలు క్షమించడు, అందుచేత నిన్ను, నువ్వే ఉద్ధరించుకోవాలి, పాపాలు చెయ్యకు, సాధన చెయ్యి, అన్నీ సాధించుకో! అని భోధిస్తారు.

7. మొదటి రకం గురువులు రూపమే దేవుడు, పూజించండి అంటారు.

కాని రెండో రకం గురువులు ఆత్మే దేవుడు ధ్యానం చెయ్యమంటారు.

8.మొదటి రకం గురువులను అనుసరించేవారు కొంగ భక్తులుగా తయారవుతారు. అంటే కోరికల కోసం, కష్టాల కోసం, ధనం కోసం ఆరాధనలు చేస్తారు.

కానీ రెండవరకం గురువులను అనుసరించేవారు హంస భక్తులుగా తయారవుతారు. జ్ఞానం కోసం ధ్యానం చేస్తారు. భగవంతునికి ఇష్టులు అవుతారు.

ఈ విషయమే భగవద్గీతలో చెప్పబడింది.

**శ్లో॥ చతుర్విధా భజన్తే మాం జనాస్సుకృతినోఽర్జున**
**ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ (భ.గీ.7-16)**

తా: భరతవంశ శ్రేష్ఠుడవగు ఓ అర్జునా! ఆపదలలో ఆర్తనాదాలు చేసేవారు, ధనాన్ని ఆశించేవారు, భగవంతుని తెలుసుకోవాలనే ఆసక్తి కలవారు,

ఆత్మ జ్ఞానము కలవారు అనే నాలుగు విధాలైన వారు నన్ను సేవిస్తున్నారు.

**శ్లో॥ తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తిర్విశిష్యతే**
**ప్రియో హి జ్ఞానినో త్యర్థమహం స చ మమ ప్రియః (భ.గీ.7-17)**

తా: వారిలో నిత్యము పరమాత్మ(ఆత్మ) తో కూడి ఉండేవాడు, పరమాత్మ యందు భక్తి(ఆసక్తి) కలవాడగు 'జ్ఞాని' శ్రేష్ఠుడు.అట్టి జ్ఞానికి నేనూ ఇష్టుడనే, అతడు కూడా నాకు ఎక్కువ ఇష్టుడే.

9. మొదటి రకం గురువులు దైవం వేరే ఎక్కడో ఉన్నాడంటారు. ఆయనను ఆశ్రయించడానికి రకరకాల మార్గాలు చెప్తూ ఉంటారు.

రెండో రకం గురువులు నువ్వే దైవం అని చెప్తారు. "అహం బ్రహ్మోస్మి" అన్న వేద వాక్యాల సత్యాన్ని చెప్తారు అందుచేత ముందు నిన్ను నువ్వు తెలుసుకో అని చెప్పడమే కాదు దానికి కావలసిన "శ్వాస మీద ధ్యాస" ధ్యాన మార్గాన్ని కూడా బోధిస్తారు.

10. మొదటి రకం గురువులు తరించాలంటే దేవుని ఆశ్రయించాలి, దేవుని అనుగ్రహం పొందాలి అని చెబుతారు.

కాని రెండవ రకం గురువులు తరించాలంటే నువ్వే దైవమని తెలుసుకోవాలి, అంటే "అహం బ్రహ్మోస్మి" అన్న సత్యం తెలుసుకోవాలి అంటారు. ఆ మార్గమే "శ్వాస మీద ధ్యాస" ధ్యానం అని చెప్తారు.

11. మొదటి రకం గురువులు బోధలు చేస్తారు.

రెండో రకం గురువులు ధ్యాన సాధన చేయమంటారు.

12. మొదటి రకం గురువులను అనుసరించేవారికి అజ్ఞానం పోదు. వారికి చాలా విషయాలు అర్థం కావు.

కానీ రెండో రకం గురువులను అనుసరించే వారి అజ్ఞానం పోతుంది, జ్ఞానవంతులు అవుతారు, ఎన్నో తెలియని విషయాలు తెలుసు కుంటారు.

13. మొదటి రకం గురువులు అశాశ్వతమైన వాటిగురించే బోధిస్తారు.

కాని రెండో రకం గురువులు శాశ్వతమైన వాటిగురించి బోధిస్తారు.

14. మొదటి రకం గురువులు కనబడే వాటి గురించే బోధిస్తూ ఉంటారు.

కానీ రెండో రకం గురువులు కనబడని వాటి గురించి కూడా బోధిస్తారు.

15. మొదటి రకం గురువులు దేహం నువ్వు అన్నట్టుగా చెబుతారు. దేహ ప్రాముఖ్యతకు సంబంధించిన విషయాలు చెబుతారు.

రెండో రకం గురువులు "దేహం నువ్వు కాదు, నువ్వు ఆత్మవు" అని చెప్పడమే కాదు ఆత్మకు ప్రాముఖ్యం ఇవ్వమంటారు, ఆత్మకు సంబంధించిన విషయాలు చెబుతారు.

16. మొదటి రకం గురువులు అంతా వేరు వేరు అన్నట్టు చెబుతారు.

కానీ రెండో రకం గురువులు అంతా ఒకటే, అన్ని ఒకటేనని చెప్తారు.

17. మొదటి రకం గురువులు దైవం వేరే ఎక్కడో ఉన్నాడు అని చెప్తారు.

కానీ రెండో రకం గురువులు అన్నీ దైవ స్వరూపాలే, అన్నిట్లో ఉన్నది దైవమే అని చెబుతారు. "సర్వం ఖల్విధం బ్రహ్మ " అన్న వేదవాక్కు చెప్తారు.

18. మొదటి రకం గురువులు ప్రాపంచిక మైన అంటే దేహ సేవలు చేయమంటారు. పుణ్యకార్యాలు చేయమంటారు.

కాని రెండో రకం గురువులు ఆధ్యాత్మిక సేవలు అంటే ఆత్మ సేవలు చేయమంటారు.

19. మొదటి రకం గురువులను అనుసరించే వారివి ప్రారంభ జన్మలు. కానీ రెండవ రకం గురువులను అనుసరించే వారివి చివరి జన్మలు.

20. ఒకరకంగా మొదటి రకం గురువును అనుసరించేవారు వారి స్థాయి నుంచి రెండవ రకం గురువును అనుసరించే వారి స్థాయికి చేరాలంటే కనీసం 250 నుంచి 300 జన్మలు పడుతుంది.

21. గమనిస్తే మొదటి రకం గురువును అనుసరించే వారికి రెండో

రకం గురువు చెప్పింది ఎక్కదు, ఒప్పుకోరు.

అలాగే రెండో రకం గురువును అనుసరించే వారికి మొదటి రకం గురువు చెప్పేది నచ్చదు.

అందుచేత గురువు యెలుక్క గొప్పతనం గురువును అనుసరించే ఎక్కువ శిష్యగణాన్ని బట్టి కానీ, గురువు చెప్పే మాటలను బట్టి కానీ ఉండదు. చేయించే సాధనను బట్టి, బోధించే జ్ఞానాన్ని బట్టి ఉంటుంది. అంతేకాదు శిష్యులు చేత ఎలాంటి సాధన చేయిస్తే! దుఃఖం నుంచి బయట పడి మోక్షం పొందగలుగు తారు, అన్న దాన్నిబట్టే వుంటుంది. అందుచేత తెలుసుకోండి గురువు యొక్క శక్తి ఇచ్చే సాధనను బట్టి, భోధించే జ్ఞానాన్ని బట్టి మాత్రమే ఉంటుంది.

మరి ఏ సాధన గొప్పది అన్నది ఎలా తెలుస్తుంది?

ఏ సాధన చేస్తే వారిలోని చెడు అంటే చెడు లక్షణాలు, చెడు గుణాలు, చెడు పనులు, చెడు తిండ్లు, చెడు మాటలు, చెడు ఆలోచనలు, చెడు అలవాట్లు, చెడు వ్యసనాలు పోయి వారి ప్రవర్తనలో మంచి మార్పు వస్తుందో! వారు పవిత్రులు కాగలుగుతారో! అటువంటి సాధనే గొప్పది.

సాధన చేసినవారిలో ఆ మార్పు రాకపోతే ఆ సాధన గొప్పది కాదు అని తెలుసుకోవాలి, వేరే గురువును చూసుకోవాలి.

కానీ అటువంటి సాధనే బ్రహ్మర్షి పత్రీజీ మనందరకు అందించిన "శ్వాస మీద ధ్యాస" ధ్యానం. ధ్యానం విశేషంగా చేస్తే ఆ మార్పులు అందరిలోనూ చూడగలుగుతారు.

అందుచేత తెలుసుకోండి ఆత్మ జ్ఞానం బోధించగలిగే గురువులే గొప్పవారు. వారిని అనుసరించగలిగే శిష్యుడి జీవితం ధన్యం. అందుచేత అటువంటి గురువునే ఎంచుకోవాలి.

**పాలు పితుకుతున్నప్పుడు క్రింద బింది ఉంచకపోతే**
**పాలు నేలపాలై వృధా అవుతాయి. అలాగే గురువు బోధిస్తున్నప్పుడు**
**మనసు ఉంచకపోతే బోధ వృధా అవుతుంది.**

# శిష్యుడంటే?

శిష్యులు రెండు రకాలు 1 జ్ఞానాన్ని అర్థించే వారు. 2 మోక్షాన్ని అర్థించే వారు.

తేనెటీగ ఒక్క పువ్వు తేనెతో తృప్తి చెందదు. అనేక పుష్పాలపై వాలి తేనే త్రాగుతుంది. మంచి తేనె కడుపు నిండుగా లభించెంత వరకు పూలను అన్వేషిస్తూనే ఉంటుంది.

అలాగే జ్ఞానార్థి అయిన శిష్యుడు ఒక్క గురువుతో తృప్తి పడడు. తన జ్ఞాన పిపాస తీరేవరకు ఎందరో గురువుల్ని దర్శించి సేవిస్తాడు. కడకు తన ఆర్తికి, ఆశయానికి తగిన గురువు వద్ద స్థిరపడి, సర్వ సమర్పణ చేసుకొని, ఆయన ఒక్కరినే తన గురుదేవుని గా భావిస్తాడు. ఆయనకు అంకితమై పోతాడు. అలా సద్గురువు లభించేంత వరకు ఆరాటం, అన్వేషణ సాగుతుంది.

జిజ్ఞాసులు, గుణవంతులు అయిన శిష్యులు, జ్ఞానమూర్తులైన వారినే గురువుగా అంగీకరిస్తారు. కనిపించిన వారికెల్లా నమస్కారం చెయ్యరు. గురువు వేషభాషలను బట్టి కాక, ఆత్మ సంస్కారాన్ని, ప్రజ్ఞను అంచనా వేయగల శక్తి, జిజ్ఞాసపరులైన, గుణ సంపన్నులైన శిష్యులకు ఉంటుంది.

**శిష్యుని అర్హతలు:–**

సద్గురువులు శిష్యుని స్వీకరించే ముందు వారి గుణ గణాలు, శీల, స్వభావాలు, ప్రవర్తన, క్రమశిక్షణ, సంస్కారంలాంటివి ఎన్నో పరిగణలోకి తీసుకుంటారు.

ఆత్మ స్తుతి చేసుకుంటూ, పరులను విమర్శించే వారు, నిందించే వారు, పాప కార్యాలు చేసేవారు, దైవ చింతన లేనివారు, ఆధ్యాత్మిక అవ గాహన బొత్తిగా లేనివారు, మంద బుద్ధులు, మొండి వారు, వ్యసనపరులు,

కృతజ్ఞత లేనివారు, ఆచారం, సత్ప్రవర్తన లేనివారిని సద్గురువులు శిష్యులుగా స్వీకరించరు. అలాంటి వారు శిష్యులుగా పనికి రారు కూడా.

అలాగే చేయవలసిన కర్మలు చేయనివారు, క్షమాగుణం లేనివారు, అనవసరంగా వాదనలకు దిగేవారు, లోభ గుణం కలవారు, కాముకులు, కోపిష్టి వారు, హింసాప్రవృత్తి కలవారు, మూర్ఖులలాంటివారిని సద్గురువులు శిష్యులుగా అంగీకరించరు.

స్వధర్మం పాటించని వారిని, జ్ఞానతృష్ణ లేని వారిని, నైతిక ప్రవర్తన లేని వారిని, పాపభీతి లేని వారిని, సద్గురువులు శిష్యులుగా స్వీకరించరు.

అందుచేత ఎక్కువ వివేకం, విచక్షణ చూపవలసింది శిష్యుడే. ఒక రకంగా గురువును ఎన్నిక చేసుకోవడం కష్టమైన పని. కారణం సద్గురువులు, శిష్యుని అంచనాలకు, మేధస్సుకు అందరూ ఒక పట్టాన అర్థం కారు. పూర్వ జన్మ సుకృతం, ఈ జన్మలో చేసే పుణ్యం వల్ల సద్గురువు లభిస్తాడు.

**శిష్యుని ప్రవర్తన:-**

శిష్యునికి సద్గురువు లభించిన తర్వాత, గురువును విస్మరించ కూడదు, కించపరచకూడదు, గురువు దగ్గర లేని శక్తులు తనకు సంక్రమించినా, అవి తనకు అనన్య గురుభక్తి వల్ల లభించాయని అనుకోవాలి తప్ప, అహంకరించ కూడదు. అలా చేస్తే పరిపూర్ణత కలగదు.

శిష్యుడు ఎంత వివేకవంతుడు అయినా, పండితుడు అయినా, పేరు ప్రఖ్యాతులు కలవాడైనా, గురువు తర్వాత వాడే. గురువు శిష్యుని ఎప్పుడూ అందలం ఎక్కించడు. గొప్పవాడివని, జ్ఞానివని, ఉత్తమోత్తము డవని, పొగడడు. శిష్యుడు సాధన చేసి ఔన్నత్యం సంపాదించే కొద్దీ అణకువ ప్రదర్శించాలి తప్ప, అహంకరించ కూడదు. ఎందుచేతనంటే ఎంత నేర్చినా గురువు నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉంటుంది కనుక.

శిష్యుడు తాను ఎదుగుతున్నాను అనుకుంటాడు. కాని అంతకు

పదింతలు గురువు పైకి పోతూనే ఉంటాడు. అభిమానం, పొగడ్త, శిష్యుని అభ్యుదయానికి అవరోధం అని గురువుకు తెలుసు.

కలలో కూడా గురువు లోపాలు ఎన్నకూడదు. గురువు తర్వాతే తాను, అన్న విషయం మరువకూడదు. జీవించినంత కాలం శక్తి అను గ్రహించేది, వెలుగు ప్రసాదించేది గురువే అని నమ్మాలి. గురువును నిర్లక్ష్యం చేస్తే ఎవరైనా పతనం చెందుతారు.

గురువు సమక్షంలో వినయవిధేయతలతో ప్రవర్తించాలి. ఎట్టి పరిస్థితుల్లో అబద్ధం చెప్పకూడదు. ఆయన సన్నిధిలో అసహనంగా, అయిష్టంగా, చిరాకుగా ఉండకూడదు. గురువు కూర్చున్న చోట ఎత్తుగా గాని, ముందుగా గాని కూర్చోకూడదు. తాను గురువుకన్నా చిన్న వాడినని, విద్యార్థిననే భావంతో మెలగాలి.

గురువు ముందు అనవసరంగా నోరు విప్పకూడదు, వితండవాదం చెయ్యకూడదు, తెలివైన వాడిని అనిపించుకోవడానికి ప్రయత్నించకూడదు. తనకు తెలిసిన దానికన్నా, గురువు చెప్పింది భిన్నంగా ఉండవచ్చు, అందులో ఆయన అనుభవం ఉంటుంది. గురువును చర్చలో ఓడించాలని, అవమానించాలని, తన ఆధిక్యత ప్రదర్శించాలనే ఆలోచన చేసే శిష్యుడు మరుజన్మలో క్రూరంగా బ్రతక వలసి వస్తుంది.

మానవునికి ఉన్న మూడు రకాల శాపాలు అయిన ఋషి శాపం, నాగశాపం, దేవతా శాపం నుండి రక్షించేవాడు గురువే. ముడుపులు చెల్లించ కపోతే ఆ గ్రహించే క్షుద్ర దేవతల నుండి రక్షించగల వాడు కూడా గురువే.

అలాంటి గురువును అవమానించిన వాడు, చులకన చేసేవాడు ఘోరంగా పతనం చెందుతాడు. భ్రష్టుడవుతాడు. అందుచేత సత్ప్రవర్తనతో గురువును పొందాలి, విద్యార్థి కాకూడదు. శిష్యుడు కావాలి.

# గురువుల కోపం!

**శ్లో: కర్మణ్య కర్మణియః వశ్యేద కర్మణి చకర్మ యః**
**న బుద్ధిమాన్ మనుష్యేషు న యుక్తః కృత్స్న కర్మకృత్!!**

**(భ.గీ.4-18)**

తా: ఎవడు కర్మయందు అకర్మను, అకర్మమునందు కర్మను చూస్తాడో వాడే మానవులందరిలో బుద్ధిమంతుడు! వాడే యోగి అవుతున్నాడు! సకల కర్మలు ఆచరించినవాడు అవుతున్నాడు.

ఎందుచేతనంటే అన్నిటికీ మనసే ప్రధానం అవ్వడం వల్ల, కర్మ చేయని వారికి, కర్మ చేసినవారికి, వారి వారి భావాన్ని అనుసరించే ఫలితం కలుగుతుంది కానీ, చేసిన కర్మను బట్టి మాత్రం కాదు. ఇదే శ్రీ కృష్ణ పరమాత్మ పై శ్లోకం ద్వారా చెప్పడం జరిగింది. ఇది చాలామందికి అర్థం కాక, కర్మను చూస్తున్నారు కానీ, ఆ కర్మలో వారి భావాన్ని గ్రహించలేక పోతున్నారు. గొప్ప యోగీశ్వరుడైన శ్రీ కృష్ణ పరమాత్మ చెప్పింది సామాన్యులు అర్థం చేసుకోవడం చాలా కష్టం, చేసుకోలేరు కూడా.

ఈ సంఘటన చూద్దాం:

ఇద్దరు సాధువులు ప్రయాణం చేస్తూ ఉంటే, వారికి దారిలో ఒక ఏరు అడ్డు వచ్చింది. అక్కడ ఒక స్త్రీ, ఆ ఏరు దాటలేక అక్కడే నిలబడి వుంది. ఈ సాధువులను చూడగానే ఆమె వాళ్లను ఏరు దాటించమని కోరింది. వెంటనే వారిద్దరిలో ఒక సాధువు ఆమెను ఎత్తుకుని ఏరు దాటించాడు.

తరువాత ఇద్దరు తమ దారిన వెళ్లిపోయారు. కొంత దూరం వెళ్ళిన తర్వాత, రెండో సాధువు ఏమయ్యా స్త్రీని ముట్టుకొని అపచారం చేశావు

అన్నాడు. అప్పుడు మొదటి సాదువు, మనం క్రోసుల దూరం వచ్చాం. నువ్వు ఆవిడను ఇంకా మోసుకొని వస్తున్నావా? నేను ఆమెను అక్కడే వదిలేసానే అని ఆశ్చర్యంగా అన్నాడు.

ఇక్కడ గ్రహించవలసింది, స్త్రీని ముట్టుకోకపోయినా రెండవ సాధువు మనసులో ఆ భావం ఉండడం వల్ల, రెండు క్రోసుల దూరం వచ్చినా ఆవిడను మరిచిపోక పోవడం వల్ల, భౌతికంగా కర్మ చెయ్యకపోయినా, కర్మ చేసినవాడు అయ్యాడు.

మొదటి సాధువు స్త్రీని ముట్టుకున్నా, మనసులో ఆ భావం లేక పోవడం వల్ల కర్మ చేసినా, కర్మ చేయనివాడు అయ్యాడు. అందుచేత శ్రీకృష్ణ భగవానుడు చెప్పిన ప్రకారం కర్మలో అకర్మ అంటే, కర్మ చేసినా భావం శుద్ధంగా ఉంది కాబట్టి మొదటి సాధువే యోగిగా లెక్కించబడతాడు.

అలాగే పత్రీజీని చూసి చాలామంది అదేమిటి భగవంతుడు అంటారు, ఆయనకు అంత కోపం ఏమిటి? అని అంటారు. కొంతమంది పైకి అనలేక లోపల అనుకుంటారు. ఆయనతో సన్నిహితంగా ఉన్నవారికి కూడా ఇది అర్థం కాదు.

ఆయన కోపం వారి పొరపాటు మాటల మీద, చేతల మీదే కానీ, వారి మీద కాదు. ఆయన భావం వారి జీవితాన్ని సరిచేయడానికి, వారి గుణాలు మార్చడానికే కానీ, వారి మీద పగ, కక్షతో కాదు. ఎందుకంటే ఆయనకు శత్రువులు లేరు, మిత్రులు లేరు. అందుచేత ఆయన కర్మ చేసినట్టు కనబడినా, ఆయన అకర్ముడే అంటే కర్మ చేయని వాడే.

అలాగే ఆయన దగ్గరకు ఎవరు వచ్చినా జ్ఞానాన్ని పొందటానికే వస్తారని భావిస్తారు. జ్ఞానం కోసం వచ్చిన వారిని ఏ గురువైనా, వారి అహంకారాన్ని పోగొట్టడానికి ప్రయత్నిస్తారు. వారి అహంకార స్థితిని బట్టి ఒకరిని కోపగించుకుంటారు, ఒకరిని చిరాకు పడతారు, ఒకరిని

పట్టించుకోనట్లు ఉంటారు, ఒకరిని ఆప్యాయంగా పలకరిస్తారు, ఒకరిని కౌగిలించుకుంటారు, ఒకరిని కొడతారు. ఇలా రకరకాలుగా ప్రవర్తిస్తారు.

అలా గురువు ప్రవర్తన ఎప్పుడూ ఒకే రకంగా ఉండదు. శిష్యుని బట్టి ఉంటుంది. శిష్యునిలో అహంకారాన్ని తొలగించి, వారిని జ్ఞానవంతులు గా చేయటానికే ఏ గురువైన ప్రయత్నిస్తాడు. అదే పత్రిగారి ఉద్దేశం. అందుచేత కర్మలు చేస్తున్నా ఆయన ఆకర్మడే. ఏకర్మా ఆయనకు అంటదు. శ్రీకృష్ణ భగవానుడు చెప్పింది కూడా అదే. అంతటి యోగీశ్వరుడైన బ్రహ్మర్షి పత్రి గారిని సామాన్యులు ఎలా అర్థం చేసుకోగలరు?

బంగారం కొట్టుకి వెళ్లి, బంగారం అడగకుండా, వంకాయలు అడిగితే ఎలా ఉంటుందో! బ్రహ్మజ్ఞాని అయిన పత్రీజీ దగ్గరకు వెళ్లి జ్ఞానం అడగకుండా, మా అబ్బాయికి ఉద్యోగం వస్తుందా? మా అమ్మాయికి పెళ్లి అవుతుందా? నా నడుము నొప్పి తగ్గుతుందా? అని అడిగితే అలా వుంటుంది. ఆయనను ఎంత తక్కువ అ అంచనా వేస్తున్నారు.

పత్రీజీ కోపం అర్థం చేసుకోవాలంటే అసంగత్వం అంటే ఏమిటో తెలుసుకోవాలి. కృష్ణ పరమాత్మ చెప్పింది అర్థం చేసుకోవాలి. ధ్యానం చేసి స్థాయిని పెంచుకోవాలి. అనవసరంగా గురువును విమర్శించకూడదు. తప్పుగా భావించకూడదు. ముందు శిష్యుడు తన జీవితాన్ని సరిచేసుకోవాలి.

# అనుబంధం

# పత్రీజీ సందేశాలు

## "గురువు లెప్పుడూ వున్నారు!"

" చెప్పేవాడు ఎప్పుడూ వున్నాడు, వినేవాడే లేడు" – అనేవారు శ్రీ సదానంద యోగి.

శిష్యుడు సరియైన స్థితిలో ఉన్నప్పుడు గురువులు వచ్చి తీరుతారు భౌతికంగా కానీ, సూక్ష్మశరీరంతో కానీ !

కనుక, "మనం సరియైన స్థితిలో ఉన్నామా, లేదా ?" – అని ఎప్పటికప్పుడు మనల్ని మనం పరీక్షించుకోవాలి. మనం సరియైన స్థితిలో లేకపోతే, గురువులు భౌతికంగా మన ఇంట్లోనే ఉన్నా మనకు ఎంతమాత్రం అర్థం కారు !

**ప్రాపంచిక శిష్యులకూ, కుచ్ఛితులకూ,**
**మోసగించే గురువులే దొరుకుతారు .**

**మోక్షార్హులైన శిష్యులకు**
**మోక్షం పొందిన గురువులే దొరుకుతారు .**

# "గురువు - లఘువు"

"గురువు" అంటే, 'బరువయినవాడు' అని అర్థం.

అంటే 'జ్ఞానం' తో, 'అనుభవం' తో బరువు అయినవాడని. 'గురువు' అనే పదానికి విపరీత పదం 'లఘువు',

" లఘువు" అంటే 'తేలికగా వున్నవాడు' అని :

అంటే, 'జ్ఞానం', 'అనుభవం' లేకుండా 'తేలిక' గా వున్నవాడని.

"గురువు", " శిష్యుడు " అనే పదాలలో

నేర్పించేవాడు – నేర్పించబడేవాడు' అనే అర్థం సామాన్యంగా స్ఫురిస్తుంది. అయితే, "గురువు" అంటే 'నేర్పించేవాడు' కాదు ;

"శిష్యుడు" అంటే ' నేర్పించబడేవాడూ' కాదు !

నిజానికి ఎవ్వరూ, ఎవ్వరికీ ఏదీ నేర్పించలేరు;

అయితే, ఎవరంతటవారు తమ తమ సాధనా కార్యక్రమాల ద్వారా 'నేర్పు' వున్న వారి 'నేర్పరితనం' చూసి నేర్చుకోగలరు. 'లఘువు' లు తగిన సాధనా కార్యక్రమం ద్వారా 'గురువు'లు అవుతారు.

కనుక, "గురువు అంటే 'బోధకుడు' కాదు" అని ఖచ్చితంగా తెలుసుకోవాలి. 'గురువు' అంటే " సాధన ద్వారా సిద్ధుడు అయినవాడు" అని అర్థం. ఇది బోధపడినప్పుడు, 'గురువు' అనే 'వ్యక్తి' వెంట బడడం వుండదు; " 'సాధన' అనే కార్యక్రమం" వెంట పడడం మొదలవుతుంది !

**ఆధ్యాత్మిక శాస్త్ర అధ్యయనం ద్వారా, యోగ సాధన ద్వారా,**

**'లఘువులు ' క్రమక్రమంగా ' గురువులు ' గా అవుతారు .**

# "మూఢభక్తుడు - శిష్యుడు"

" భక్తుడు" ఎప్పుడూ బాహ్యచేష్టలలో నిమగ్నుడై వుంటాడు. అంటే, పూజలూ, అభిషేకాలూ, అర్చనలూ ... మొదలయిన వాటిలో కొట్టుకుపోతూ వుంటాడు. భయగ్రస్థుడు అయినవాడే భక్తుడు.

కొద్దిగా మేలయిన పక్షంలో భక్తుడు మంత్రానుష్ఠానం చేస్తూ వుంటాడు. అంతేకానీ, జిజ్ఞాసువుగా, జ్ఞానపిపాసిగా మారడానికి ఏ భక్తుడూ సుతరామూ సిద్ధపడడు.

"పాహిమాం ! పాహిమాం" అని ఓ భక్తుడు ఎప్పుడూ ఆర్తనాదాలు పలుకుతూ వుంటాడు. తన చుట్టూ ఎప్పుడూ ఆపదలనే భక్తుడు చూస్తూంటాడు.

ఓ భక్తుడు గురువులనూ, పరమ గురువులనూ భగవంతుని 'అవతారాలు' గా తలచుకుంటూ ఎప్పుడూ ఉంటాడు.

ఏ భక్తుడూ కూడా తాను కూడా వారిలా కాగలననీ, అలాగ కావాలనీ తలంచడు. కానీ, "శిష్యుడు" అయినవాడు తాను కూడా గురువుల లాగా, పరమగురువుల లాగా, అయి తీరాలని తెలుసుకుని, "వారు పరమ గురువులయినప్పుడు నేను కూడా వారిలాగే కాగలను" అని గ్రహించి, ఇక దీక్షగా ధ్యానం మొదలు పెడతాడు. శిష్యుడు భయాన్ని అదుపులో పెట్టుకుంటాడు; "పాహిమాం, పాహిమాం" అని ఎప్పుడూ అరవడు; ఆపదలను ఎప్పుడూ లెక్కపెట్టడు. ఇతనే జిజ్ఞాసువు : క్రమంగా ముముక్షువు అవుతాడు. ముముక్షువు అంటే తీవ్రధ్యాని.

**మూఢభక్తి వలన ఏమీ వొరగదు; ఉన్నది కూడా నశిస్తుంది;**
**తక్షణ కర్తవ్యం వెంటనే ' శిష్యుడి' గా మారాలి .**

# "గురువు - పరమగురువు"

నేటి శిష్యుడే రేపటి గురువు.

"గురువు" అంటే "బరువైనవాడు" – 'జ్ఞానం' తో బరువైనవాడు అన్నమాట.


నేటి ముముక్షువే రేపటి ముక్త పురుషుడు, గురువు. ధ్యానం ద్వారా దివ్యచక్షువును సంపాదించుకుని ఆత్మజ్ఞానాన్ని పొందినవాడే " గురువు ".

అదే విధంగా నేటి గురువే, మరునాటి పరమ గురువు.

"పరమగురువు" అంటే చాలా చాలా బరువైనవాడన్నమాట – అంటే బ్రహ్మజ్ఞానం తో. నేటి ఋషి, రేపటి రాజర్షి, మరునాటి బ్రహ్మర్షి అవుతాడు.

**దివ్యచక్షువు సంపాయించుకున్నవాడు గురువు, ఋషి.**


**దివ్యచక్షువును సంపూర్ణాతి సంపూర్ణంగా పరిపక్వం చేసుకున్నవాడే పరమగురువు, రాజర్షి, బ్రహ్మర్షి.**



## పత్రీ గారి పుస్తకములు

| | | |
|---|---|---|
| 1) జ్ఞానరసగుళికలు (పత్రీజీ) | - | రూ.160/- |
| 2) పరమగురువుల ప్రబోధాలు (పత్రీజీ) | - | రూ.160/- |
| 3) యోగుల సందేశాలు | - | రూ.160/- |
| 4) జ్ఞాన సందేశాలు | - | రూ.160/- |
| 5) పత్రీజీ సందేశాలు | - | రూ.160/- |
| 6) విజ్ఞానసారం | - | రూ.160/- |
| 7) ధ్యానం (పత్రీజీ) | - | రూ.60/- |

బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ఆశీస్సులతో..



**బ్రహ్మర్షి తటవర్తి రాఘవరావు** మరియు **బ్రహ్మవిద్వరిష్ఠ తటవర్తి రాజ్యలక్ష్మి గార్లు** అందిస్తున్న

# ఆత్మజ్ఞాన సందేశాలు

క్రింద ఇవ్వబడిన ప్రసార మాధ్యమాల ద్వారా వినవచ్చును మరియు చదవవచ్చును

## 1. Zoom మరియు YouTube :-

**a)** ప్రతిరోజూ ఉదయం **Zoom** లో 4 to 6.30 a.m. **Silence Meditation** మరియు 6.30 to 7.30 a.m. వరకు **తటవర్తి దంపతుల ఆత్మజ్ఞాన సందేశాలు**

**Zoom I.D. :2413823868, Password : RAO**

**b)** పై కార్యక్రమము **6.30 to 7.30 a.m.** వరకు Youtubeలో కూడా Live ఇవ్వబడుతుంది.

**c)** ఎవరైతే TVR & TRL **Whatsapp** గ్రూపులో వుంటారో వారికి **Zoom Link & You Tube Links** మరియు తటవర్తి దంపతుల క్లాసుల వివరాలు పంపడం జరుగుతుంది. వారు **సింధూర: 8555995217** నెంబరు తప్పనిసరిగా **save** చేసుకోవాలి.

**d)** తటవర్తి వారి వాట్సాప్ గ్రూపులో జాయిన్ కావాలనుకునేవారు వీరిని సంప్రదించండి. సింధూర: 85559 95217, మధు: 78939 17364 లేకపోతే **www.tst.org.in Open** చేసిన తర్వాత **Join in Whatsapp group** లింక్ మీద నొక్కండి.

## 2.YouTube Channel లో ప్రసారమయ్యే కార్యక్రమములు :-

**a) Channel Name : Tatavarthy Veera Raghava Rao.** ఇందులో 2000 పైగా వీడియోలలో తటవర్తి దంపతుల సందేశాలు ఇవ్వడం జరిగింది.

**b)** అలాగే **PMC** వారు కూడా బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు గారి యొక్క **YouTube Channel** ప్రారంభించారు. **Channel Name : Brahmarshi Tatavarthy Veera Raghavarao**

**c)** తటవర్తి దంపతుల దగ్గర ట్రైనింగ్ అయిన మాస్టర్ల సందేశాల కొరకు **Tatavarty Spiritual Trainees** ఛానెల్‌లో చూడండి.

**d) Direct** గా **YouTube app** లోకి వెళ్ళి **search bar** లో **Tatavarthy Veera Raghava Rao** అని టైపు చేస్తే తటవర్తి దంపతుల అన్ని వీడియోలు చూడవచ్చు.

## 3. YouTube ఛానెల్‌ని subscribe చేసుకోవాలంటే :-

**a) Whatsapp group** లో మీకు పంపబడుతున్న **Youtube** లింక్ మీద నొక్కినప్పుడు **Tatavarthy Veera Raghava Rao** ఛానెల్ **open** అవుతుంది. **Open** అవ్వగానే **subcribe** కనిపిస్తుంది. దాని మీద నొక్కితే **subscribe** అవుతారు. ప్రక్కనే వున్న **bell button** నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

లేకపోతే **www.tst.org.in/videos/** ఓపెన్ అయిన తరువాత **I** లో **Tatavarthy Veera Raghava Rao** పేరు మీద నొక్కండి. **II & III** లో వున్న పేరు మీద నొక్కండి. ఛానెల్స్ **Open** అవుతాయి. **Open** అవ్వగానే **subcribe** కనిపిస్తుంది. దాని మీద నొక్కితే **subscribe** అవుతారు. ప్రక్కనే వున్న **bell button** నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

**4. తటవర్తి దంపతుల Website ద్వారా పొందే సమాచారము :-**

**website address : www.tst.org.in**

a) తటవర్తి దంపతుల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల వివరములు మరియు **Google Maps Location** తెలుసుకోవచ్చు.

b) తటవర్తి దంపతుల మొత్తం పుస్తకాలు **PDF** రూపంలో కలవు. వాటిని ఉచితంగా **Download** చేసుకోవచ్చు. ఈ పుస్తకాలు తెలుగు, కన్నడ, హిందీ మరియు ఇంగ్లీషు భాషలలో వున్నాయి.

c) తటవర్తి దంపతుల సందేశాలు **Concept** వారీగా **YouTube Play lists** రూపంలో ఇవ్వడం జరిగింది.

d) తటవర్తి దంపతుల సందేశాల సారాంశము కొటేషన్స్ రూపంలో ఇవ్వడం జరిగింది.

e) తటవర్తి దంపతుల ఫోటోలు కూడా చూడవచ్చు.

5. భీమవరంలో ప్రతి నెలా 1, 2, 3 తేదీలలో జరిగే ఉచిత ఆత్మజ్ఞాన శిక్షణా తరగతుల రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించవలసిన నెంబరు : **సింధూర, 8555995217**

**6. ఆత్మజ్ఞాన పుస్తకాలు :**

పత్రీజీ వ్రాసిన సుమారు **50** పుస్తకాలను **7** పుస్తకములలో కూర్చబడినవి. సెట్ వెల – రూ.1,000/–లు

**తటవర్తి రాఘవరావు గారి 40 పుస్తకాల సెట్ వెల – రూ.2,000/–లు**

**YouTube Play lists**

**1) యోగవాశిష్టం – ఆత్మజ్ఞాని ప్రవర్తన ఎలా వుంటుంది?, (2) చివటం అమ్మవారి సందేశాలు–2 వీడియోలు, (3) ముమ్మిడివరం బాలయోగి సందేశాలు–12 వీడియోలు, (4) మాతా మాణిక్యేశ్వరి సందేశాలు–9 వీడియోలు, (5) షిరిడీ సాయి సందేశాలు–112 వీడియోలు, (6) పత్రీజీ జ్ఞాన సందేశాలు–37 వీడియోలు, (7) కోరికల వల్ల నష్టాలు–19 వీడియోలు, (8) దుఃఖం వల్ల లాభాలు–2 వీడియోలు, (9)విగ్రహారాధన–120 వీడియోలు, (10) మంత్రపుష్పం–23 వీడియోలు, (11) వికృతి – ప్రకృతి–సంస్కృతి–100 వీడియోలు, (12) గురువు యొక్క సహాయం–13 వీడియోలు, (13) భార్యాభర్తలు గొడవపడకూడదంటే? (14) మాస్టర్ ట్రైనింగ్ క్లాస్, (15) ధ్యానం–35 వీడియోలు, (16) స్త్రీ జన్మల్లో నేర్చుకొనేవి – పురుష జన్మల్లో నేర్చుకొనేవి, (17) దేవుడికి దయ లేదా దేవుడి దయ కలగాలంటే?–11 వీడియోలు, (18) ఉపమాన ధ్యాన సందేశాలు, (19) ఆరోగ్య సమస్యలు.**

పై పుస్తకముల కొరకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించండి

**తటవర్తి వీరరాఘవరావు గారు : 9440309812**

**మధు : 7893917364**

# తటవర్తి వీరరాఘవరావు గారి రచనలు

1) జీవితశాస్త్రం (మొదటి భాగం) - రూ.130/-
2) జీవితశాస్త్రం (రెండవ భాగం) - రూ.130/-
3) జీవిత సత్యాలు - రూ.130/-
4) భగవంతుడంటే - రూ.130/-
5) సత్యమార్గం - రూ.160/-
6) ఆత్మ శాస్త్రం - రూ.130/-
7) ధ్యాన శాస్త్రం - రూ.130/-
8) భగవద్గీతా సారం - శ్రీ కృష్ణ సందేశం - రూ.160/-
9) ధ్యాన శక్తి - రూ.130/-
10) తెలుసుకోండి - రూ.130/-
11) జీవిత సూక్ష్మాలు - రూ.130/-
12) మరణించకముందే మరణించాలి - రూ.130/-
13) మరోజన్మ (తటవర్తి రాజ్యలక్ష్మి) - రూ.160/-
14) "గైడింగ్" ధ్యానం ఎందుకు కాదు? - రూ.120/-
15) గీతాసందేశం - రూ.100/-
16) మెహర్‌బాబా సందేశాలు - రూ.100/-
17) కర్మ సిద్ధాంతం - రూ.80/-
18) ధ్యానమంటే ? - రూ.80/-
19) ఆత్మజ్ఞానం ఎందుకు? - రూ.70/-
20) జ్ఞాన జ్యోతి - రూ.70/-
21) జ్ఞాన కుసుమాలు - రూ.70/-
22) దుఃఖ నివారణామార్గం - రూ.60/-
23) బ్రహ్మజ్ఞానం - రూ.60/-
24) త్రివిధాలు - రూ.60/-
25) ధ్యానం (పత్రీజీ) - రూ.60/-
26) ధ్యానం వల్లనే జ్ఞానం - రూ.60/-
27) అతీంద్రియ శక్తులు - రూ.60/-
28) శాస్త్రాల అర్థం- అంతరార్థం - రూ.60/-
29) విద్యార్థుల వికాసానికి ధ్యాన విద్య - రూ.60/-
30) భూతదయే దైవత్వం - రూ.60/-
31) ఆలోచించండి - రూ.60/-
32) షిరిడీ సాయి సందేశాలు - రూ.60/-
33) సంకల్పమంటే? - రూ.50/-
34) ఈ జీవితం ఎందుకు? - రూ.50/-
35) ఆశ్చర్యం... ఆశ్చర్యం - రూ.50/-
36) నిర్వాణ మార్గం - రూ.50/-
37) ఆర్థిక పరిస్థితి పెంచుకోవాలంటే- రూ.50/-
38) సత్యం - రూ.40/-
39) చక్రాలు - రూ.40/-
40) గురువును గుర్తించడం ఎలా? - రూ.40/-
41) భాగవత సన్నివేశాల అంతరార్థం- రూ.40/-
42) మౌన ధ్యానం - రూ.40/-
43) మనం ఇహలోకవాసులమా? పరలోకవాసులమా? - రూ.20/-
44) శాకాహారమే మానవాహారం - రూ.15/-
45) అహింస మరియు శాఖాహారం - రూ.15/-


పుస్తకముల కొరకు :

**తటవర్తి వీర రాఘవరావు,**

తటవర్తివారి వీధి, భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర.

సెల్: 9440309812, 9490171853



# ఉత్తమ గురువు అర్హతలు

"ముముక్షువులు సాగరంలోని ముత్యపు చిప్పలాంటి వాళ్ళు, గురువు అందులో వర్షించే స్వాతి చినుకు వంటివారు. వర్షపు నీటిలోని ఒక్క చినుకుతో దాహం తీరుతుంది. కానీ ఉప్పు నీరు సముద్రమంతా ఉండి మాత్రం ఏం ప్రయోజనం?" అందుచేత వర్షపు నీరంతటి గొప్ప వాడు గురువు. గుణ, రూప రహితమైన పరబ్రహ్మ స్వరూపం గురువు. అజ్ఞానాంధకారం పోగొట్టి జ్ఞానాన్ని ప్రసాదించేవాడు గురువు

గురువు జ్ఞాని అయి ఉండాలి, గురువు కర్మిష్టుడై ఉండాలి, గురువు ధ్యాన తత్పరుడైన యోగి కావాలి. గురువైన వాడు స్వయం సాధకుడై ఉండాలి. సాధనలో వుండే కష్ట, సుఖాలు అనుభవించిన వాడై ఉండాలి. బ్రహ్మానుభూతిని రుచి చూసి ఉండాలి. ప్రజ్ఞ శాలియై ఉండాలి. అలాంటి గురువు మాత్రమే ఇతరులకు మార్గదర్శి కాగలడు, ఇతరులకు మంచి మార్గాన్ని చూపగలడు.

రూ.40/-